## 10వ క్లస్టరు సచివాలయ 3లో అవగాహన కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
పర్యావరణ పరిరక్షణ నెట్ జిరో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సూచనల మేరకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పి కే ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు సహకారంతో కుప్పం నియోజకవర్గ పరిధిలో ఇ సైకిళ్ల పంపిణీలో భాగంగా పట్టణంలోని 10వ క్లస్టరు సచివాలయ 3 నందు అవగాహన కార్యక్రమం మరియు ఇ సైకిళ్ల నమూనను ప్రదర్శించి, ఇ - సైకిల్ పని తీరు, వాటి కొనుగోలు ఆవశ్యకతతో పాటు బ్యాంకుల ద్వారా అందిస్తున్న ఋణ సదుపాయం వంటి వివరాలను అందిరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోము శేఖర్, టీడీపీ నేతలు ఆర్ ఆర్ రవి, మంజునాథ్, జాలు, ఖాసీం, జమీర్ తదితరులు పాల్గొన్నారు.ఏ

## మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఈనెల 21వ తేదీ ఆదివారం ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు ఉచిత ఉచిత కంటి పరీక్ష నిర్వహించబడును.. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన రోగులు, ప్రజలు, తమ కంటి సమస్యలకు ఉచితంగా పరీక్షలతో పాటు అవసరం ఉన్న వారికి కాంట్రాక్టు లెన్స్ ఉంచి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడును. ఉచిత కంటి ఆపరేషన్‌తో పాటు భోజన వసతి, ప్రయాణ ఖర్చులు అన్నీ ఉచితమే. బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించబడును అవునా ప్రజలు కంటి రోగులు ఈ అవకాశము సద్వినియోగం చేసుకోవాలని కోరి ప్రార్థిస్తున్నాను. వివరాలకు జగదీష్ బాబు సాయి మాత సేవ ట్రస్టు కుప్పం 9391833 999

### ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు

## క్రికెట్ కిట్ గోల్డ్ మెడల్స్ బహూకరణ



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
వెదురు కుప్పం మండలంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రికెట్ కిట్ త్రో బాల్, గోల్డ్ మెడల్ కప్పు అలాగే జెర్సీలను శ్రీలక్ష్మీ గ్రూప్ అధినేత ప్రసాద్ ఉచితంగా అందించారు ఈ సందర్భంగా లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జోనల్ లెవెల్ నుండి డిస్టిక్ లెవెల్‌కి సెలెక్ట్ అయిన వారందరికీ బహుమతులు అందించడం జరిగింది. డిస్టిక్ లెవెల్‌లో ఆడడానికి జెస్సీ విరాళంగా అందించాలని తెలియజేశారు. అలాగే క్రీడాకారులను మరింత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్న వారికి బహుమతులు కూడా అందిస్తానని తెలిపారు. అలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని అప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ తెలియజేశారు.

## అడవిబూదుగూరులో 14 ఏళ్ల వివాదానికి తెర

### అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మార్గం సుగమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
కుప్పం మండలం అడవిబూదుగూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణపై గత 14 సంవత్సరాలుగా కొనసాగుతున్న మనస్పర్థలు, వివాదాలను పరిష్కరించే దిశగా ముఖ్యమైన ముందడుగు పడింది. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనల మేరకు గ్రామ ప్రజల మధ్య చర్చలు జరిపి ఏకాభిప్రాయం కుదిరేలా చర్యలు తీసుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో దళిత నాయకులు, 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు రామచంద్ర, స్థానిక నాయకులు కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ్ బాలు, పార్టీ అధ్యక్షులు గణేష్, శరవణ కుమార్, కౌన్సిలర్ గణపతి, మునిసిపల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, ఊరి గౌడ్ చిట్టిబాబు, నాయకులు ఆర్ముగం, ఎమ్మార్పీఎస్ రాజకుమార్, శశి, అన్బు, కలై, రవి, ఏకనాథం తదితరులు గ్రామస్థులతో కలిసి చర్చించి సమస్యకు సరైన పరిష్కారం చూపించారు. గ్రామ ప్రజల పూర్తి సహకారంతో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అడ్డంకులు తొలగి సమాజ సమైక్యతకు దోహదం చేసే నిర్ణయం తీసుకువచ్చినందుకు ప్రజలు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

### ఆళ్ళమడుగు గ్రామంలో

## ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

### లక్ష్మీ గ్రూప్ అధినేత ప్రసాద్

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
శ్రీలక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెడికల్ క్యాంపు ను సద్వినియోగించుకోవాలని శ్రీ లక్ష్మీ గ్రూప్ అధినేత ప్రసాద్ అన్నారు. వెదురు కుప్పం మండలం ఆళ్లమడుగు గ్రామంలో శ్రీలక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో అన్న గౌరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు. అన్ని రకాల జబ్బులకు ఉచిత వైద్యం నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తారు ఈ కార్యక్రమానికి వెదురు కుప్పం ఎస్ ఆర్ పురం మండల ప్రజలు గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీలక్ష్మీ గ్రూప్ అధినేత ప్రసాద్ కోరారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

# జగనన్న కాలనీలో వెలుగులు!

## కుప్పంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలోని జగనన్న కాలనీ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యాల విస్తరణకు మరో అడుగు ముందుపడింది. రెస్కో కమిటీ అధ్యక్షులు ప్రతాప్, ఉపాధ్యక్షులు విశ్వా ఆధ్వర్యంలో శుక్రవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పికేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు విచ్చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన విద్యుత్ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, రెస్కో డైరెక్టర్లు తులసీనాథ్, శివ దేవర్, ఆర్ముగం, అమీర్, కడ సలహా మండలి సభ్యులు రాజ్ కుమార్, 20వ వార్డు కౌన్సిలర్ సోమశేఖర్, బెస్తకుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్, షాదీ మహల్ డైరెక్టర్ షహనాజ్, ఏఎంసీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, యూనిట్ ఇంచార్జి డీకేపల్లి మణి, వేలు, పార్టీ అధ్యక్షులు అల్లాబకాష్, బూత్ ఇంచార్జి గని, ఏఎంసీ డైరెక్టర్ ఇర్ఫాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, డీకేపల్లి పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ టీకే సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు రాజా, అస్లాం, సమీర్, ఇమ్రాన్, దిలీప్, రెస్కో సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ద్వారా సేంద్రీయ ఎరువుల అమ్మకం



**శాంతిపురం, చిత్తూర్ ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 19:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం రాళ్ల బూదుగూరు గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఎస్ డబ్ల్యూ పిసి ద్వారా తయారు చేయబడిన సేంద్రియ ఎరువులను ఒక కేజీ రూ.10 చొప్పున 2 టన్నులు రైతులకు శుక్రవారం విక్రయించడం జరిగిందని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు రాళ్ళబుదుగురు గ్రామపంచాయతీలో షెడ్ ద్వారా సుమారు రెండు నెలల కాల వ్యవధిలో 6 టన్నుల కేజీల తయారీ చేయబడింది ప్రస్తుతం గ్రామంలోని ఉద్యానవన పంటలకు 2000 కేజీలు సేంద్రియ ఎరువును అమ్మకం కాబడినది మిగతా నాలుగు టన్నుల కేజీలు ఇంకొక 20 రోజుల్లో విక్రయిస్తామని రైతులకు తెలిపారు. కేంద్రీయ ఎరువులకు రైతుల మధ్య డిమాండ్ ఎక్కువగా ఉన్నందున రాళ్ళబుదుగూరు షెడ్డులో ఒక సంవత్సరానికి 36 టన్నుల సేంద్రియ ఎరువుల తయారీ లక్ష్యంగా పెట్టుకొని తద్వారా మూడు లక్షల 50 వేల గ్రామపంచాయతీలకు అదనంగా ఆదాయం సమకూర్చేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సేంద్రీయ ఎరువుల ద్వారా పంటలు దిగుబడి ఎక్కువగా ఉన్నందున రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు కనుక మండలంలోని శివరాంపురం, దండి కుప్పం, మర సనపల్లి, కడపల్లి, ఎంకేపురం, గ్రామపంచాయతీ లో కూడా సంపద తయారీ కేంద్రాల ద్వారా ఇంకొక నెలలో సేంద్రియ ఎరువుల విక్రయాలు ప్రారం భించబడును. ప్రధానమంత్రి, రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రతిగ్రామంలో ఎక్కువ సంఖ్యలో సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా పంటలు ఎక్కువగా పండించుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు. పట్టుదల నిబద్ధతతో పని చేసిన రాళ్ళబుదుగూరు పంచాయతీ కార్యదర్శి కే.వై శివయ్యను ఈ సందర్భంగా ఎంపీడీవో అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్, రెస్కో డైరెక్టర్ బసవరాజు, సర్పంచ్ లక్ష్మి మురుగేష్, యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మనీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద, పిఆర్‌సి హిమబిందు, ఎస్ఎంసీ చైర్మన్ ప్రకాష్, రమేష యుగంధర్ మురళి, అశోక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు 30 లక్షల విలువైన వీధి దీపాలు పంపిణీ



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 30 లక్షల విలువైన 2200 లైట్లు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఎంపిడివో ఏపీఆర్ కుమార్ అన్ని గ్రామ పంచాయతీలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వీధిలైట్లకు ఏర్పాటు చేయాలని ప్రజల నుండి జననాయకుడు, పిజిఆర్ఎస్ ద్వారా పలుమార్లు అభ్యర్థనలు సమర్పించారు. వీటిని ప్రాజెక్టు డైరెక్టర్ కడాకుప్పం వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుప్పం. కడ వారి ఆధ్వర్యంలో మండలంలోని 23 గ్రామపంచాయతీలకు 2200 ఎల్ఈడి లైట్లు అవసరమని సర్వేలో గుర్తించి ప్రతిపాదన పంపడం జరిగింది వీటిపై ప్రాజెక్టు డైరెక్టర్ కడ కుప్పం వారు స్పందించి వెంటనే 2200 వీధి దీపాలు మంజూరు చేశారు వీటి విలువ సుమారు 30 లక్షలు అని తెలిపారు వీధి దీపాలను డిసెంబర్ 25 లోపల గ్రామాల్లో అవసరమైన చోట అమర్చి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఈ సందర్భంగా ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్, స్టేట్ లేబర్ డైరెక్టర్ విశ్వనాథ్ నాయుడు పిఎస్‌సి అధ్యక్షుడు గోపాల్ వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్19:**



శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో శ్రీకాళహస్తి ఎం.జీ.ఎం హాస్పిటల్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 150 మంది అక్కుర్తి గ్రామ మహిళలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థినులు పాల్గొని వారికి సంబంధించిన స్త్రీ సంబంధిత,ఋతు క్రమ సమయంలో వారు ఎదుర్కొనే సమస్యలు,పరిశుభ్రత పాటించాలి అనే విషయంపై ఎం.జీ.ఎం హాస్పిటల్స్ డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరానికి విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సహాయ సహకారాలు అందించి వైద్య శిబిరం విజయవంతం కావడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించారు. అలాగే ఎం.జీ.ఎం హాస్పిటల్స్ డైరెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి చుట్టుప్రక్క గ్రామాల ప్రజల ఆరోగ్యం కోసం ఎం.జీ.ఎం హాస్పిటల్స్ స్థాపించామని ప్రజలు సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు. ఈ శిబిరం లో ఎం.జీ.ఎం హాస్పిటల్స్ స్త్రీ సంబంధిత వైద్యురాలు డాక్టర్‌లు లక్ష్మి ప్రసన్న, చిన్నపిల్లల సంబంధిత వైద్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ రావు, ఎం.జీ.ఎం హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సైకిళ్లపై అవగాహన కార్యక్రమం

### - కుప్పంలో ప్రజల ఆసక్తి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సబ్సిడీతో, వాయిదాల సౌకర్యంతో కుప్పం నియోజకవర్గంలో విద్యుత్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్న సందర్భంగా కుప్పం పట్టణం 11వ క్లస్టర్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. కుప్పం 11వ క్లస్టర్ దలవాయి కొత్తపల్లి 1వ సచివాలయ పరిధిలోని అగ్నిమారెమ్మ దేవాలయ ప్రాంగణంలో మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు ఆధ్వర్యంలో, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, బెస్త కుల కార్పోరేషన్ డైరెక్టర్ తీరుమగల్, వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ వేణు, యూనిట్ ఇంచార్జీలు డీకే పల్లి మణి, సుభాన్ బాబు, ఏఎంసీ డైరెక్టర్ ఇర్ఫాన్, పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, లోకేష్, బూత్ ఇంచార్జీలు గని, ఉదయ్ కుమార్, ప్రకాష్, మోహన్, మణి, ఎస్‌టిసెల్ అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, బాజీ వార్డు సభ్యులు కిరణ్ కుమార్, నాయకులు దేవా, ప్రసాద్, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సైకిళ్ల వినియోగం వల్ల ఇంధన వ్యయం తగ్గుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, ఆర్పీలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## థాంక్యూ ఎమ్మెల్యే సార్..

### నెల్లెపల్లి విద్యార్థులు



**ఎస్సార్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
గంగాధర్ నెల్లూరు మండలం నెల్లెపల్లి జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్రాగునీరు ఇబ్బ ందిగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి విద్యార్థులు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్పందించి యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ముందుండి నెల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు త్రాగునీరు బోరును వేయడంతో నీరు పుష్కలంగా వచ్చింది. దీంతో శుక్రవారం నూతన బోరు పైప్ లైన్లు వేసి గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్రాగునీరు అందించడంతో విద్యార్థులందరూ థాంక్యూ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ అంటూ విద్యార్థులు తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరత్నమ్మ, ఉపాధ్యాయులు పూజాలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ

## టెబుల్ టెన్నిస్‌కు ఎంపికైన కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
కుప్పం డిగ్రీ కళాశాలలో బీకాం (కంప్యూటర్ అప్లికేషన్ )మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పి.రేవంత్ కుమార్ ఇటీవల తిరుపతిలో జరిగిన ఇంటర్ కాలేజియట్ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి వెంకటేశ్వర యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 25 నుండి అమెట్ యూనివర్సిటీ చెన్నైలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో పాల్గొనన్నాడు. విద్యతో పాటు క్రీడాలో రాణిస్తున్న రేవంత్ కుమార్ ను కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్ వైస్ చైర్మన్ సాగర్ రాజ్ కొయాడారు. ఈ సందర్భంగా రేవంత్‌ను తర్ఫీదు ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ ను కళాశాల ప్రిన్సిపాల్ డి. సుధారాణి అభినందించారు.

## వైష్ణవి దేవికి శుక్రవారం పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్19:**
చౌడేపల్లి మండలంలోని పుదీపట్ల గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీవైష్ణవి దేవి ఆలయంలో మార్గశిర మాసం అమావాస్య శుక్రవారం సందర్భంగా అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగ భైరవ స్వామికి ఆలయ అర్చకరాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకం చేసి రంగు రంగు పూలతో అమ్మవారిని అలంకరించారు. చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. శుక్రవారం రోజు ఉభయదారులుగా చౌడేపల్లికి చెందిన హేమలతగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్‌కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా చల్ల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను చౌడేపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ కార్య కర్తల నడుమ గువ్వల రమేష్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఉదయాన్నే మృత్యుంజయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. చల్లబాబు రెడ్డి పేరుపైన వారి గోత్రనామాలతో అర్చన చేయించారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో పెద్దఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసి కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు, అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గువ్వల రమేష్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోనే పుంగునూరు నియోజకవర్గా న్ని ముందుకు తీసుకెళ్లాలని తపనతో కృషి చేస్తున్న చల్ల బాబు రెడ్డికి ఆ బోయ కొండ గంగమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గువ్వల రమేష్ రెడ్డి, పులా చంద్రమౌళి ఆవుల రామచంద్రయ్య, ఆవులపవన్,అర్జున్ రాయల్, మనీసింగ్, నాగిరెడ్డిపల్లి కుమార్ రెడ్డి, చంగల్ రాయుడు, గిరి రాజు, కళ్యాణ్, గంగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వెదురు కుప్పం పంచాయితీలో త్రీ ఫేజ్ కరెంట్‌తో

## తాగునీటి బోర్లు, గృహాలకు 24 గంటల విద్యుత్



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీలో తాగునీటి బోర్లు, నివాస గృహాలకు త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా 24 గంటల పాటు అందేలా కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను పెట్టడం, నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 10 చోట్ల తాగునీటి పైపులు డ్యామేజ్ అయ్యాయి.స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో వెంటనే రిపేరు పనులు చేపట్టారు. గ్రామస్తుల సౌకర్యం కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు స్వాగతార్హమని, త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని సర్పంచ్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను మెరుగు పరుస్తుందని స్థానికులు అభినందించారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్

## “బిజినెస్ రిఫార్మర్ జీ ఆఫ్ ది ఇయర్”

### అవార్డు ప్రకటించడం అభినందనీయం

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**



అన్నమయ్యజిల్లా పీలేరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం ఆయన చేసిన కృషికి నిదర్శనమని మార్కెట్‌కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేసి, గడిచిన 18 నెలల్లో వివిధ సంస్కరణలు అమలు చేసి, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేలా రెట్టింపు ఉత్సాహంతో పనిచే స్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ఇలాంటి అవార్డు పొందడం హర్షినియమని అన్నారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో పాలన సంస్కరణలు తెచ్చి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టు బడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం అనేక పాలసీలను రూపొందించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూ రు జిల్లా కార్యదర్శి తలపు రవి, పీలేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్‌ను కలసిన నేతలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్‌ను గంగాధర నెల్లూరు నియోజకవర్గం మండలంలో అంగన్వాడీ కార్యకర్తల సమీక్ష సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వెదురుకుప్పం మండల సింగల్ విండో చైర్మన్ బోడిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కంద్రిగ రిజర్వాయర్ చైర్మన్ దామో దర్ రెడ్డి, ఆళ్ల మడుగు పంచాయతీ తెలుగు యువత అధ్యక్షులు కానాల తిరుమల రెడ్డి, ఆళ్ల మడుగు పంచాయతీ నాగార్జున కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యుడు, యువ నాయకుడు బండి లోకేశ్వర్ రెడ్డి తదితరులు కూడా డాక్టర్ థామస్‌ను గౌరవంగా కలవడం జరిగింది. సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి విషయాలపై చర్చ జరిగింది.

## సుగువాసి ప్రసాద్ బాబుని కలిసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సుగువాసి ప్రసాద్ బాబుని అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండ కింద మనోహర్, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో ఎస్సీ, ఎస్టి ప్రజల అభివృద్ధికి తమరు కృషి చేయాలని సుగవాసి ప్రసాద్ బాబుని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు విశ్వనాథ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల నుంచి మహాత్మా గాంధీ చేరపలేరు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం.ఎన్.ఆర్. ఇ.జి.ఎస్ నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించిన నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం నందు గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు కట్టుకొని జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం సారథ్యంలో నిరసన తెలియజేసిన కాంగ్రెస్ నేతలు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రజల మన సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర్యం కోసం సర్వం ధారపో సిన మహనీయుడు గాంధీ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల మహానేత గాంధీ, రాబోవు రోజుల్లోదేశ కరెన్సీ నందు కూడా గాంధీ బొమ్మను తీసివేస్తారేమోనని సందేహం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ జాతిపిత ప్రపంచ దేశాలకు అహింసా శాంతి సందేశాలను తెలియజేసిన దార్శినికుడు భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా చేసినా గొప్ప వ్యక్తి, భారతదేశానికి స్వాతంత్రం వచ్చేవరకు అలు పెరగని పోరాటం చేసి స్వాతంత్ర్య తీసుకువచ్చి నటువంటి మహనీయుడు, జాతిపితగా ప్రతి ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి మహానేత గాంధీ అవమానపరుస్తూ నేడు పార్ల మెంట్లో బిల్లును ప్రవేశ పెట్టడం యావత్ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీ యటమే లక్ష్యంగా నేటి ప్రభుత్వాల చర్యలు ఉన్నాయని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్ పాల్గొన్నారు.

## పల్స్ పోలియో అవగాహన ర్యాలీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 19:**
శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ సోమవారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఈరోజు రోటరీ క్లబ్ సభ్యులు, విద్యా జ్యోతి స్కూల్ విద్యార్థులచే శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ నుండి నాలుగు మాడ వీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసుపులేటి పార్థసారథి, సెకరె టరీ పి.సుధాకర్ రోటరీ క్లబ్ సభ్యులు వేణుగోపాల్,డాక్టర్ వెంకటరమణ, కంద్రిగ ఉమా, చంద్రప్ప, వెంకటముని, గురపచెట్టి, సిద్దులయ్య, ప్రమీల, సదానందం, జనార్ధన్, చెంగరెడ్డి, కృష్ణ కుమార్, విజయ్‌కుమార్, మేఘదీప్, శ్యామ్,ఇతర సభ్యులు విద్యా జ్యోతి కరస్పాండెంట్ సి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కృష్ణ, షబ్బీర్, శ్రీకాళహస్తి డి.ఎస్.పి, వన్ టౌన్ సిఐ, ఎస్ఐ ఎన్ వెంకటసుబ్బ రెడ్డి, అందరి సహకారంతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ దిగ్విజయం చేయడం జరిగింది.

### శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానములో

## ఇక్ష్వు దీపాలతో వైభవముగా పూజ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,డిసెంబర్ 19:**
మండలంలోని చౌడేపల్లి బజారు వీధిలో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానములో ఆర్యవైశ్య మహిళ మండలి ఆధ్వర్యంలో మహిళలందరూ సాయంత్రం 6:00కి ఇక్ష్వు దీపాలు అనగా చెరుకుతో దీపాలు వెలిగించారు. ఈ దీపాలు వెలిగించుటకు కారణం ప్రజలు కొంత మంది అల్ప ఆయుష్‌తో మరణిస్తున్నారు. కాబట్టి ఇలా జరగకుండా మన గ్రామంలో అందరూ సంపూర్ణ ఆయుష్‌తో ఉండాలని భావంతో అమ్మవారిని తలుస్తూ పూజ చేయడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక పెనుమూరు




**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, డిసెంబర్19:**
ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ భాషా తెలిపారు. మండల గౌరవఅధ్యక్షులుగా బి దేవేంద్ర నాయుడు, అధ్యక్షులుగా యం. మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.నరసింహులు మండల కార్యదర్శులుగా డి.బాబు, యం. రవికుమార్, పి.గిరి, కోశాధికారిగా కే.మోహన్‌బాబు ఉపాధ్యక్షులుగా ఆర్. చిట్టిబాబు, పి.హరి కృష్ణ, మహిళ ఉపాధ్యక్షులుగా కే.శాంతి, బి.మమత మహిళ కన్వీనర్‌గా ఎస్.విజయలక్ష్మి, మహేశ్వరి, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.పార్థసారథి, ఎస్.మధు, ఏ.జానకి రామయ్య, అకడ మిక్ కన్వీనర్‌గా శైలజారెడ్డి, సిపిఎస్ కన్వీనర్‌గా మీనా, జిల్లా కార్యదర్శిలుగా బి.కోదండ రెడ్డి, పి.రేవతి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్‌గా సుజాతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు యుటిఎఫ్ అభివృద్ధికి, మండల విద్యాశాఖ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యలపై అహర్నిశలు కృషి చేయనున్నట్టు తెలిపారు. అనంతరం నూతన కమిటీని మండల విద్యాశాఖ అధికారికి పరిచయం చేయడం జరిగింది.

## ఇద్దరు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

### 4 కిలోల గంజాయి స్వాధీనం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్19 :**
తిరుపతి జిల్లాలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేకచర్యలలో భాగంగా రేణిగుంట మండలంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు గంజాయి స్మగ్లర్లను రేణిగుంట రూరల్ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు.ఈ వివరాలను రేణిగుంట రూరల్ సి.ఐ. ఎం.మంజునాథ రెడ్డి మీడియాకు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవిమనోహర్ ఆచారి పర్యవేక్షణలో రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు సూచనలతో ఈ ఆపరేషన్ నిర్వహించబడింది. ఖచ్చితంగా రాబడిన సమాచారం మేరకు రేణిగుంట మండలం సంత గేటు వద్ద గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలియడంతో రేణిగుంటరూరల్ సి.ఐ.ఎం.మంజునాథరెడ్డి, గాజుల మండ్యం పి.ఎస్.ఎస్.ఐ.ఎస్.నాగరాజు, పోలీస్ సిబ్బంది హెచ్ సి-829 వి.మదన మోహన్, హెచ్.సి-1226 టి.సుబ్రమణ్యం,హెచ్.సి-722 ఆర్. మణి, పీసీ-963 బి. మునస్వామి, పీసీ-446 టి. గోపి, పీసీ- 1075 ఎన్. గోవిందరాజులు, పీసీ-1629 కె. శివకుమార్ కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సంత గేటు వద్ద నల్లటి ప్లాస్టిక్ కవర్లు పట్టుకొని అనుమానాస్పదంగా నిలబడిన ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించేం దుకు పోలీసులు సమీపించగా, పోలీసులను గమనించిన వారు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీస్ సిబ్బంది, సహాయంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. మేలపాటి యశ్వంత్, బాలాజీ నగర్, తిరుమల (తిరు పతి జిల్లా)ఇతనిపై గతంలో శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి కేసు నమోదై ఉన్నట్లు,మల్లెల సూర్య,బీటీఆర్ కాలనీ,మంగళం (తిరుపతి జిల్లా) విచారణలో తేలింది. వారి వద్ద ఉన్న నల్లటి ప్లాస్టిక్ కవర్లను పరిశీలించగా, అందులో 4 కిలోల గంజాయి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ గంజాయిని విశాఖపట్నం జిల్లా, అరకు ప్రాంతానికి చెందిన పురుషోత్తం అనే వ్యక్తి వద్ద నుంచి తీసు కొని వచ్చి,తిరుపతి రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వారు విచారణలో వెల్లడించారు.సదరు నిందితులను అరెస్టు చేసి,వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయిని సీజ్ చేసి, కేసునమోదు చేసి న్యాయరిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా కొంతమంది నిందితులను అరెస్టు చేయాల్సి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసును విజయవంతంగా ఛేదించిన గాజు లమండ్యం పోలీస్ అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

చదవండి.. చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143